# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 16 జులై 2024 , పేజీలు 07






## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,జులై15, సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. సంజీవరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమత్యులతను కాపాడటంలలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, భావితరాలకు కాలుష్యం లేని స్వచ్ఛమైన సహజ వాయువు అందించాలని, మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 20 లక్షలు, సింగరేణి సంస్థకు 7 లక్షలు, అటవీ శాఖకు 9 లక్షలు, మున్సిపాలిటీలకు 7.50 లక్షలు, ఇతర శాఖలకు 1 లక్ష మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఆయా శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. ఇండ్లలో సైతం మొక్కలు నాటాలని, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షా కాలంలో దోమలతో జాగ్రత్త !



**- సీజనల్ వ్యాధుల ముప్పు**
**- వర్షాలతో పెరిగిన దోమలు**
**- జాగ్రత్తలు పాటించాలి అంటున్న వైద్యులు**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

వరుసగా కురుస్తున్న వర్షాలతో దోమలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పదిహేను రోజుల క్రితం వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆ తర్వాత వరుసగా వర్షాలు కురిసి వాతావరణం చల్లబడింది. చెరువులు, కుంటలు, బావులు, బోరుబావుల్లోకి కొత్త నీరు వచ్చి చేరింది. దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడిప్పుడే జ్వరాలు, విరేచనాలు, వాంతులు, జలుగు, దగ్గు వంటి వ్యాధులు ప్రబలు తుండడంతో జిల్లా వైద్యఆరోగ్యశాఖ డాక్టర్లను సిబ్బందిని అప్రమత్తం చేసింది. కలెక్టర్ రెవెన్యూ, పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు వ్యాధులు ప్రబలకుండా ముందస్తుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మిగితా 6లో

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 జూలై సూర్య మేజర్ న్యూస్**

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన సోగాల విగ్నేశ్వర్ కుమారుడికి బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామానికి చెందిన బామ్నే అర్చన తనకు మైనారిటీ గురుకులంలో పరుగు సేవలసిందే ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం ఇస్గాం గ్రామానికి చెందిన అల్లం విమల తాను శారీరక దివ్యాంగురాలినని తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడా గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన వేల్పుల రాజేశ్వరి అడ ప్రాజెక్టు పునరావాసంలో భాగంగా భాగ్యనగర్ కాలనీలో ఒకే నెంబర్ గల ప్లాటును ఇద్దరికీ కేటాయించడం జరిగిందని, ఒకరికి మరొక ప్లాటును కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజురా గ్రామస్తులు తమ గ్రామాన్ని మోతుగూడ గ్రామపంచాయతీ నుండి తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన బామినే యశోద తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన రైతులు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన లెండుగురె బాబురావు తాను సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుకుంటూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం రొంపల్లి గ్రామానికి చెందిన పంద్రం బాపురావు తన పేరిట గల పట్టా భూములను పాసు పుస్తకంలో నమోదుచేసి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం ఉసెగాం గ్రామానికి చెందిన మొతివర్ అరుణాబాయి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 16 జులై 2024

### ప్రజావాణి కార్యక్రమం ద్వారా

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జులై 15, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలపై అందించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన జనగామ రాములు తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, పాసు పుస్తకాలు, దస్తావేజులు, పహాణి రికార్డులు ఉన్నాయని, ఇట్టి భూమి ఆన్లైన్ లో అటవీ భూమిగా చూపుతోందని, సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండల కేంద్రానికి చెందిన సల్లూరి తిరుపతి తనకు గ్రామ శివారులో ఉన్న పట్టా భూమికి సంబంధించి విరాసత్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన జె.బాపు తన తండ్రికి కోటపల్లి మండలం సిర్సా గ్రామ శివారులో ఉన్న భూమి ఆయన మరణానంతరం నిషేధిత జాబితాలో చేర్చారని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామానికి చెందిన గోపె రాజం గ్రామ శివారులో తన తాతల నుండి వస్తున్న వారసత్వ భూమిని తమ పేరిట విరాసత్ పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వేమనపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం పుల్లయ్య, దుర్గం కిట్టయ్య, దుర్గం రాజయ్య తమ తండ్రి దుర్గం రామయ్య పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, ఇదే పేరు గల మరొక వ్యక్తి తమ భూమిని మోసపూరితంగా అతని పేరిట మార్పు చేసుకుని పట్టా పాస్ పుస్తకాలు పొందారని, ఇట్టి పట్టాను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వేమనపల్లి మండలం దస్నాపూర్ గ్రామస్తులు కబ్జాకు గురైన తమ గ్రామ సరిహద్దులో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల భూమి, పెద్ద చెరువు శిఖం భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బొద్దుల రాజయ్య గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తాను నివాసం ఉంటున్న ఇంటి సగభాగం కూలిపోయిందని, వయోవృద్ధుడు, పక్షవాత వ్యాధిగ్రస్తుడు అయిన తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామపంచాయతీకి చెందిన రైతులు తాము పంచాయితీ రోడ్డు నుండి తమ భూముల వద్దకు గత 30 సంవత్సరాలుగా వెళుతున్న దారిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకొని తన భూమిలో కలుపుకొని మమ్ములను నడవకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన లగిశెట్టి పద్మ తన భర్తకు రావలసిన ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన పశువుల కొట్టం గుడిసెల పరిహారం ఆయన మరణించినందున తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ 398 స్పెషల్ టీచర్ & పెన్షనర్ల సంఘం జిల్లా ప్రతినిధులు 398/- వేతనంపై పని చేసిన స్పెషలిస్ట్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 62 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

### - ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలి - జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జులై 15, సూర్య మేజర్ న్యూస్**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్య, వ్యవసాయం, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి





దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. వసతి గృహ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాల రిపోర్టులను సమర్పించాలని ఆదేశించారు. వర్షాకాల నేపథ్యంలో ప్రతి హాస్టల్లో వైద్య శిబిరాలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు చికిత్సలు చేసి, అవసరమైన మందులను అందజేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ధనరాజ్ కు సూచించారు. వసతి గృహాలలో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక విశ్రాంతి హాలును ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం అందించే టిఫిన్, భోజనం, స్నాక్స్ తదితర వివరాలను ప్రదర్శించాలని సూచించారు. విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ఫాన్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డి ఆర్ ఓ భుజంగ్ రావ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పునరావాస గ్రామాల ప్రజలను కలిసిన అధికారులు

**కడెం,జూలై 15, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలోని మైసంపేట్,రాంపూర్ పునరావాస గ్రామాల ప్రజలతో ఆర్డీవో రత్న కళ్యాణి,తాసిల్దార్ సుజాత రెడ్డి,ఎఫ్ఆర్ఓ అనిత,ఏఓ సంధ్యారాణి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం కేటాయించిన వ్యవసాయ భూములలో సాగు పనులు ప్రారంభించాలని అధికారులు గ్రామస్తులకు సూచించడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తూ,గ్రామాల తరలింపునకు ముందు మీరు ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ భూమి చదును చేసి,బోర్లు వేయించి విద్యుత్ లైన్ల సౌకర్యం కల్పిస్తేనే, తాము పనులు ప్రారంభిస్తాము లేనియెడల తిరిగి మా గ్రామాలకు మేము వెళ్లిపోతామని పునరావాస గ్రామాల ప్రజలు అధికారులతో తేల్చి చెప్పారు.



# గుడిహత్నూర్ లో కలెక్టర్ విస్తృత పర్యటన

### -పీఏ సీఎస్ ఎరువుల దుకాణం ఎంపిడిఓ కార్యాలయం తనిఖీ







**గుడిహత్నూర్: జూలై 15 మేజర్ సూర్య న్యూస్**
గుడిహత్నూర్ మండల కేంద్రంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విస్తృతంగా పర్యటించారు మొదట మన గ్రోమోర్ ఎరువుల దుకాణానికి వెళ్ళి ఎరువుల విత్తనాలకు సంబంధించిన రికార్డులను ఎరువులను పరిశీలించారు రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలన్నారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్నీ తనిఖీ చేశారు సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు ఎరువులు గురించి అడిగి తెలుసుకున్నారు అక్కడే ఉన్న గోదాం ను పరిశీలించారు రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచాలని సిబ్బందికి సూచించారు ఆ తర్వాత ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేశారు ప్రజా పాలన సేవ కేంద్రాన్ని పరిశీలించారు ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు గురించి ఎంపిడిఓ ను అడిగి తెలుసుకున్నారు కరెంట్ జీరో బిల్లులు, గ్యాస్ కు తదితర ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఓ కు సూచించారు కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి మోహన్ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య , పీఏసీ ఎస్ చైర్మన్ సంజీవ్ ముండే , తాసిల్దార్ కవిత, ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై,మండల వ్యవసాయ అధికారి రేవతి, ఏఈఓలు, వెంకట్ శ్రీధర్, కార్యదర్శి కేంద్ర పండరి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

### జగన్నాథ రథోత్సవంలో

# పాల్గొన్న డా.ఆర్.ఎస్.ప్రవీణ్

**కాగజ్ నగర్, జూలై 15, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ మండలం ఈస్గాంలో నిర్వహించిన జగన్నాథ రథోత్సవంలో భారాస నాయకులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. రథోత్సవంలో భాగంగా ఆయన రథాన్ని పట్టుకొని కొద్ది దూరం లాగారు.జై జగన్నాథ స్మరణంతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి.రథయాత్ర గణేష్ మందిర్ నుంచి మొదలై వేద్ మందిర్ వరకూ కొనసాగింది. రథోత్సవంలో భక్తులు ఆడిన పాటలు,ఆటలు అందరిని ఆకర్షించాయి.ఆయన వెంట పార్టీ నాయకులు లెండుగురే శ్యాంరావు, ఆవుల రాజ్ కుమార్,కొండా రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఆషాడమాసం గోరింటాకు వేడుకలు

**మందమర్రి టౌన్, జులై 15, సూర్య మేజర్ న్యూస్.**

ఆయుర్వేదం ప్రకారం గోరింటాకులో ఒంటిలోని ఉష్ణాన్ని తగ్గించే గుణంతో పాటు, ఆరోగ్యం శారీరక కళ ఏర్పడతాయని, ఆరోగ్య ప్రయోజనాలకై ఈ సమయంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవాలని లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ సవిత మనోహర్ సూచించారు. సోమవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా మగువలంతా ఒక చోట చేరి గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ సవిత మనోహర్ విచ్చేసి ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గోరింటాకు సౌభాగ్యాన్ని గుర్తు చేస్తుందని, ఆషాడంలో ప్రతి ఆడపిల్ల తమ చేతులకు కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకొని మురిసిపోతుంటారని అన్నారు. వాతావరణ మార్పులో బాగంగా ఆషాడంలో వర్షాలు కురుస్తాయని, దీంతో వాతావరణమంతా చల్లగా మారి సూక్ష్మ క్రిములు పెరిగి అంటురోగాలు వ్యాపిస్తాయని, గోరింటాకులో ఉన్న ఔషద గుణం పిప్పి గోళ్లని గోరు చుట్టు రాకుండా నివారిస్తుందని, రోగ నిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందని, అందుకోసం ప్రతి ఒక్కరు ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి, ట్రెజరర్ కవిత, గేమ్స్ సెక్రెటరీ ఊర్మిళ, కమిటీ సభ్యులు సుప్రియ, సుల్తానా, లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో అసోసియేషన్ అధ్యక్షుడిగా మొయ్య రాంబాబు

**మందమర్రి టౌన్, జులై 15, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో ప్రత్యర్థిపై 66 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి, పట్టణ ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మొయ్య రాంబాబు ఎన్నికయ్యారు. ఎన్నికల అడహక్ కమిటీ, పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో యూనియన్ అధ్యక్ష పదవి ఎన్నికలు ఆదివారం సింగరేణి పాఠశాలలో నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్, మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. అనంతరం మూడు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి వెంటనే ఫలితాలు వెల్లడించారు. ప్రత్యర్థి బ్యాట్ గుర్తు అభ్యర్థి మేడి రాజుకు 111 ఓట్లు పోల్ కాగా, బాల్ గుర్తు అభ్యర్థి మొయ్య రాంబాబుకు 177 పోలయ్యాయి, 66 ఓట్ల మెజారిటీతో మొయ్య రాంబాబు విజయాన్ని కైవసం చేసుకుని అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలు, ఇబ్బందులను యూనియన్ తరపున ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకవచ్చి, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పోరాటం చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. నా విజయానికి కృషి చేసిన ఆటో డ్రైవర్లు, ఓనర్లకు అన్నివిధాలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్స్, ఓనర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాహనాల ఆకస్మిక తనిఖీ

**కుంటాల జులై 15, సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం, అందకూర్ గ్రామములో సోమవారం ఎస్ పి ఆదేశానుసారంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో 84 వాహనాలు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అందులో కొన్ని వాహనాలకు నెంబర్ ప్లేట్స్ సరిగా లెనందున వాటిని స్వాధీన పరచుకోవడం జరిగింది .వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై, సి ఐ మండల ఇంచార్జిలు పాల్గొనడం జరిగింది.



### పిఆర్టీయు నాయకులను

## సన్మానించిన తెలుగు పండితులు

**నిర్మల్,జులై 14,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులకై విశేషంగా కృషి చేసిన సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన



కార్యదర్శులు తోట నరేంద్రబాబు,రమణరావులను నిర్మల్ జిల్లా సంఘ భవనంలో భాష పండితుల తరపున కదారి దశరథ్,గంగుల చిన్నన్న శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బదిలీ ఉపాద్యాయులకు ఘనంగా సన్మానం

**సోన్,జులై 15,సూర్య మేజర్ న్యూస్**



సోన్ మండలం సిద్దులకుంట ఉన్నత పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన నరేందర్,పద్మనాభం ఉపాధ్యాయులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు కదారి దశరథ్,హిందీ ఉపాధ్యాయులు ముర్తుజాఖాన్ విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు బహూకరించారు. అనంతరం పాఠశాల సిబ్బంది పాత,కొత్త ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

### జాతీయ ఉపకార వేతనానికి

## ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు

**మందమర్రి టౌన్, జులై 15, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర విద్యాశాఖ అందించే డెబ్బై వేల జాతీయ ఉపకార వేతనాలకు మందమర్రి ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థినిలు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదుకోవాలనే తపన ఉండి, ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది విద్యార్థులు తమ చదువులను ఆపేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. చదువుపై ఆసక్తితో ప్రభుత్వం అందిస్తున్న ఉపకార వేతనాలు అందిపుచ్చుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్నారు ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థినీలు. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన వారిలో ఎల్ అభినయ ఎంపీసీ, జి అక్షిత ఎంపీసీ, కే కీర్తన ఎంపీసీ, ఎ నక్షిత ఎంపీసీ, ఎ సాయి ప్రసన్న ఎంపీసీ,కే నమత ఎంపీసీ, కే శివాని ఎంపీసీ, ఈ స్నేహిత ఎంపీసీ, ఈ స్ఫూర్తి ప్రియ ఎంపీసీ, ఆర్ వర్షిత ఎంపీసీ, సిహెచ్ స్పందన బైపీసీ, పి శరణ్య బైపీసీ, కే వైష్ణవి బైపీసీ, బి సాయి వైష్ణవి బైపీసీ, బి సంకీర్తన సీఈసీ, జే రమాదేవి సీఈసీ కి చెందిన విద్యార్థినిలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మందమర్రి ఆదర్శ పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో 926 కు పైన మార్కులు సాధించిన 16 మంది విద్యార్థినిలకు కేంద్ర విద్యాశాఖ అందించే 70000 రూపాయల జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యారని తెలిపారు. వీరికి డిగ్రీ నందు ప్రతి సంవత్సరానికి పది వేల రూపాయల చొప్పున ముప్పై వేల రూపాయలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు ప్రతి సంవత్సరానికి ఇరవై వేల రూపాయల చొప్పున నలభై వేల రూపాయలు మొత్తంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా 70000 రూపాయల ఉపకార వేతనంఅందనుందని వారు తెలిపారు. కష్టపడి చదివి తమ ప్రతిభతో ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థినిలకు, ఆ స్థాయిలో బోధన చేసిన ఉపాధ్యాయ బృందానికి పాఠశాల ప్రిన్సిపాల్ జయ కృష్ణారెడ్డి అభినందనలను తెలిపారు.



## 9 వ వార్డు ప్రజలకు రహదారేది

**- డ్రైనేజ్ అంచున మహిళలు వృద్ధులు నడక - అక్కడే ఉన్న అంగన్వాడిలో 30 మంది చిన్నారులు - రోడ్డుమీదకి మురుగు నీరు.- త్వరలోనే పరిష్కరిస్తామన్న కమిషనర్ రాజశేఖర్**



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

9వ వార్డు పరిధిలోని అంగన్వాడీకి వెళ్ళే దారిని వెంటనే సరి చేయాలని ఆ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు. నడవడానికి కూడా దారి లేక రోడ్డు మీదకి మురుగు నీరు రావడంతో నడవడానికి వీలు లేకుండా, రోడ్డు మీద నిర్మించిన డ్రైనేజీ అంచున సర్కస్ ఫీట్లు చేస్తూ



నడిచి వెళ్లాల్సి వస్తుందని మహిళలు, వృద్దులు పడిపోయి దెబ్బలు తగిలించు కుంటున్నారని మండిపడ్డారు. డ్రైనేజీ లోపలే నాలుగు కరెంటు స్తంభాలున్నాయని, వాటిని పట్టుకుని నడిచే సమయంలో ఏదైనా కరెంట్ ప్రమాదం ఏర్పడితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. 9అక్కడే ఉన్న అంగన్వాడీలో సుమారు 30 మంది చిన్నపిల్లలు, 20 కుటుంబాలున్నాయన్నారు. రోడ్డుపై మురుగు నీరు నిలవడం వలన దోమలు ప్రభావితమై అనేక సీజనల్ వ్యాధుల వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధుల బారిన పడి ఆసుపత్రులలో ఖర్చుల పాలవుతున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలు పోరాటం చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఎండకాలమే ఇలా, వర్షాకాలం ఇంకెలా?? అని ఎన్నో పేపర్ స్టేట్మెంట్ ఇచ్చిన ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. సమస్యను కమిషనర్ చూడడానికి వచ్చిన సందర్భంలో ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. మున్సిపాలిటీ పన్ను వసూలు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం, తాగు నీరు అందించడమేనని, ఈ మూడు తమకు లేనందున, సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేంత వరకు తమ ఇంటి పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిల్ల విజయ్,అడ్లూరి సతీష్, ఇమ్మయ్య, కాంతయ్య, మడిపల్లి స్వామి, ఐల్ల రాజలింగు, అడపా శ్రీను, ఏనుగుల శ్రీను, దర్శనాల వంశీ, శనిగారపు సంతోష్, సన్ని, సామ్యూల్, డిన్ను, రవీందర్, కమటం బాబీ, కొప్పుల లచ్చన్న, ఏనుగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు

**బెల్లంపల్లి, జులై 15, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తి 1వ వార్డు కౌన్సిలర్ సూరం సంగీత ఆధ్వర్యంలో బస్తీ మహిళలను ఒక దగ్గరకు చేరుకుని వారందరికీ గోరింటాకు పెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సూరం సంగీత మాట్లాడుతూ గోరింటాకు కేవలం అందానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది అని అన్నారు. గోరింటాకు పెట్టుకునే వారికి గర్భాశయ దోషాలను కూడా తొలగిస్తుందని అన్నారు. ముత్తయిదు మహిళలందరి చేతులకు గోరింటాకు పెట్టుకుని ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు బస్తీ మహిళలతో కలిసి నిర్వహించడం జరిగింది.



## విన్నర్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన తెలంగాణ విద్యార్థి పరిషత్

**నిర్మల్ జులై 15, సూర్య మేజర్ న్యూస్**

గత కొంతకాలం అధిక పీజులు వసూలు చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ నిర్మల్ పట్టణంలో రెండు బ్రాంచులుగా ఏర్పడి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ విన్నర్ విద్యా సంస్థలు నడుపుతున్నారు ఈ విద్యా సంస్థకు ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిలబస్ తీసుకుని వచ్చి ఐఐటి, జేఈఈ ,మెయిన్స్ వంటి ఫేక్ మాటలు చెప్పి అడ్మిషన్ చేయించుకొని విద్యార్థులపై ఒత్తిడి చేస్తూ సిలబస్ నిర్వహిస్తున్నారు. అలాగే ప్రొద్దున 7 గంటల నుండి సాయంత్రం



7 రాత్రి వరకు ఈ విషయం ఉన్నత అధికారులకు తెలిసిన కూడా విన్నర్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అలాగే రోడ్డు పక్కన 500 మీటర్లు దూరంలో విద్యాసంస్థలు నడపాలని ప్రభుత్వం గైడ్లెన్స్ ఉన్నప్పటికీ వాటిని పక్కన పెడుతూ ఇష్టం వచ్చినట్టు ఇక్కడ ఇంకా తమకు నచ్చినట్టు వ్యవహారిస్తూ మేము ఎవరి మాటలు నమ్మము ఉన్నత అది కారులకు సంబంధం లేకుండా నిర్మల్ పట్టణంలో విద్యాసంస్థలు నడుపుతున్నారు వీటిపైన చర్యలు తీసుకొని విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

## ఉత్నూర్ చౌరస్తాకు అంబేద్కర్ పేరు పెట్టాలి
### ..మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో ఉత్నూర్‌లో గల చౌరస్తాకు రాజ్యాంగ రచయిత, భారత రత్న, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చౌక్ గా పేరు పెట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజలంతా నిత్యం అంబేద్కర్ చౌక్ గా పిలుచుకుంటున్న చౌరస్తాకు అంబేద్కర్ పేరు పెడితే బాగుంటుందన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుల పేర్లు పెట్టడం అంటే వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడమే నన్నారు. మున్సిపల్ చైర్మన్ సానుకూలంగా స్పందించడం చాలా మంచి శుభ పరిణామమన్నారు.

## వచ్చే కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం - నల్మాసు కాంతయ్య మున్సిపల్ చైర్మన్

వచ్చే మున్సిపల్ సమావేశాల్లో భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడానికి మున్సిపల్ సామావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బాబా సాహెబ్ భారత ప్రజలందరికి దైవ సామానుడని, అయన బాటలోనే తాము ప్రజా సేవ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దమ్మ నారాయణ, మాలెం చిన్నన్న, మండల ప్రధాన కార్యదర్శి భైరం రవి, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, అలుగునూరి నరేష్, చాతరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి జాతిని విచ్చిన్నం చేసేందుకే కుట్ర
### - ఆదివాసీ కోలవార్ రాష్ట్ర కమిటీ చెల్లదు- ఆదివాసీ కోలవార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య

**బెల్లంపల్లి, జూలై 15, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ఆదివాసి జాతిని విచ్చిన్నం చేసేందుకు కొందరు కుట్ర పూరితంగా జిల్లా కమిటీకి సంబంధం లేకుండా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం గర్హనీయమని ఆదివాసి కోలవార్ (మన్నేవార్) సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమయ్య తెలిపారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఆదివాసి కులావార్ సేవా సంఘం భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో



ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 14 కొందరు కాగజ్ నగర్ లో సమావేశమై సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించడం కుట్రపూరితమైన చర్య అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీని ప్రకటించిన వారు ఆదివాసి పోలవరం సమాజంలో స్వార్థపరమైన ఆలోచనతో వ్యక్తిగత ప్రయోజనాల కోసం జాతిని సర్వనాశనం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఆదివాసి కొలవార్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్సపోచయ్య, సుంకె కిష్టయ్య లు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసి ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు అనేక పోరాటాలు చేశారన్నారు. నూతనంగా ఏర్పాటు చేసినట్లు చెబుతున్న రాష్ట్ర కమిటీకి తమ జిల్లా కమిటీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయయాన్ని ఆదివాసి కోలవార్ (మన్నేవారు) గిరిజనులు నమ్మ వద్దని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సిడం శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జంబి బాపు జిల్లా ఉపాధ్యక్షులు తుంగెడ కనకయ్య ,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపూరి రఘు, జిల్లా మండల నాయకులు వెంకటస్వామి హల్లకొండ భీమయ్య గోగుల రాజన్న శంకర్ ఈగం రాజు ఉరడి మల్లేష్ జంపం శ్రీకాంత్, ఇంద్ల రాజమౌళి ,సంద్ర కార్తీక్, దానం అరుణ్ కుమార్, భోగారపు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు మత్తు పదార్థాలకు
# బానిస కావద్దు

**ఖానాపూర్ టౌన్ జూలై 15 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావం, సైబర్ క్రైమ్,రోడ్డు సేఫ్టీ అంశాలపై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఖానాపూర్ సిఐ సైదారావు, ఎస్సై లింబాద్రి, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హమీద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంతోష్ రెడ్డి లు మాట్లాడినారు. విద్యార్థులు మత్తుకు బానిసై తమ విలువైన జీవితం పాడు చేసుకోవద్దని అన్నారు. ఈ మధ్యన సైబర్ నేరాలు కూడా ఎక్కువైపోయాయని, వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫోన్లో వచ్చే అపరిచిత మెసేజ్లను ఓపెన్ చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని, ఎవరైనా ట్రిపుల్ రైడింగ్ చేస్తే చట్టరీత్యా శిక్షించబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాధంలో ప్రయాణం

**బోథ్, జులై 15,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నుండి సోనాలా వెళ్తున్న త్రోవలో బోథ్‌లోని పెద్ద వాగు పై



నిర్మించిన బ్రిడ్జి పై చాలా రోజులుగా ఒక కొస భాగం క్రుంగి పోయి పగిలి ఉందని, అతి త్వరలో ఒక బిట్ కూలీ పోయే ప్రమాదం ఉన్నదని ప్రజలు భయపడుతున్నారు . ఇదే జరిగితే బోథ్ నుంచి సోనాల, కు రాక పోకలునిలిచిపోయే ప్రమాదం ఉంది.ఇదే జరిగితే బోథ్ గ్రామం నుండి వ్యవసాయ, ఉద్యోగ, కూలీ, వ్యాపారం, విద్య ఇలా వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారికి ఎటు పోలేని పరిస్థితి ఎదురావుతుంది. ఇది వర్షా కాలం, వ్యవసాయం పనులు కాలం దీంతో రైతులకు తమ పంట పొలాలకు వెళ్ళాక తప్పని పయిస్థితి. దీంతో నాసి రకం పనులు చేసిన అధికారుల పై చర్య తీసుకోవాలి అని బోథ్, జి డిపల్లె, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదికారులు వెంటనే దీనిపై దృష్టి సారించి దీనికి తగిన మరమ్మాత్తులు జరిపించాలని ప్రజలు,కోరుతున్నారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్. వెంట రైతులు చంద్ర మోహన్ రెడ్డి, బాబు,డాక్టర్ రాములు,నిమ్మల నర్సయ్య,గంగయ్య, గంగాధర్, లంక రమణ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ జూలై 15 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి



స్కూల్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులను అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు ఆడిస్తామని, పోషకాహారం అందజేస్తామని అన్నారు.

## కలెక్టర్‌కి వినతి పత్రం అందించిన నేతకాని మహావీర్ సంగఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నరసయ్య

**బెల్లంపల్లి టౌన్, జులై 15 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా, కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతి పత్రం, అందించిన నేతకాని మహావీర్ సంగం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నరసయ్య, ఆయన మాట్లాడుతూ, కన్నెపల్లి మండల్ కొత్తపల్లి గ్రామంలో, నిరుపేదలకు గత 30 ఏళ్ల నుండి రెవెన్యూ సాగు చేసుకుంటున్నా సందర్భంగా కేవలం ఆరుగురికి మాత్రమే, సాగు అవకాశం కల్పించారు. మిగతా 11 మందిని రెవెన్యూ భూమికి సంబంధం లేదని అడవి శాఖ అధికారులు సాగులో ఉండకూడదని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇదే విషయంపై కలెక్టర్ కు వినతి పత్రం అందించి సమస్యను వివరించానని తెలిపారు. వెంటనే ఆ భూమిని సర్వే చేసి న్యాయం చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది అని తెలిపారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలు ఇవ్వాలని,సీఎం,వరకు ఇట్టి పత్రాలను పంపాలని కలెక్టర్‌కి కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతకాని నాయకులు జుమ్మడి లక్ష్మణ్, దుర్గం మల్లేష్, దుర్గం లక్ష్మి,గంగ అక్క,భాగ్యలక్ష్మి, లక్ష్మీ కామెర లక్ష్మి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రత - పోలీసుల బాధ్యత

**శ్రీరాంపూర్, జులై 15, సూర్య మేజర్ న్యూస్:**
మహిళల రక్షణ,భద్రతకి పోలీస్ శాఖ ఎప్పుడు ఎల్లప్పుడూ




అందుబాటులో ఉంటుందని,అది మా బాధ్యత అని, భరోసా కల్పిస్తూ ఎస్సై శ్రీరాంపూర్ ఆధ్వర్యంలో మహిళల భద్రత – పోలీసుల బాధ్యత అనే కార్యక్రమం సోమవారం ఉజ్వల స్కూల్ లో జరిగింది. అందులో భాగంగా విద్యార్థులకు సైబర్ మోసాలు, మహిళల పై జరుగు నేరాలు, ఆత్మహత్యలపై షీ టీం తో కలిసి అవగాహన కార్యక్రమము కుడా జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ పోలీసు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరు మార్గం లేదన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిల ని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం ,స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. కావున విద్యార్థినిలు విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి.చదువుతూనే ఏదైనా సాధించవచ్చు అని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలకు ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం,పెద్దలను తల్లితండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు బాలికలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రతి స్కూల్ ఆవరణలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది.

## విద్యుత్ షాక్ తగిలి యువకుడి మృతి

**బోథ్, జులై 15,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండల కేంద్రంలోని పొచ్చార గ్రామనికి చెందిన యువకుడి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. వివరలలోకి వెళ్తే చెమ్మన శేఖర్ వయస్సు 22, తండ్రి,, రాజేందర్, వృత్తిరిత్యా ఎలక్ట్రిషన్, ఫ్లాంబర్ పని చేసేవాడు. జడ్పీఎస్ ఎస్ పొచ్చేర పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల ఫాంప్లంబింగ్ పనులు చేస్తున్నపుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.



### ఆర్కే7 గనిలో బొగ్గు ఉత్పత్తికి
## చర్యలు తీకోవాలని కలెక్టర్‌కి వినతి



**శ్రీరాంపూర్, జులై 15, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు ఆర్కే 7గనికి అటవీ శాఖ అధికారులు బొగ్గు ఉత్పత్తి చేసుకొనుటకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా మాట్లాడుతూ, 2020 నాటికి ఆర్కె 7 మైన్ ల్యాండ్ లీజు పర్మిషన్ ఉందని, దానిని పొడిగింపు చేయాలని అటవీ శాఖ అధికారులకు 2018 లో యాజమాన్యం లేఖలు పంపారు. కానీ అటవీశాఖ అధికారులు ఇప్పటిదాకా అనుమతించలేదన్నారు. అటవీశాఖ అధికారులు శనివారం రోజున సింగరేణి యాజమాన్యానికి ఆర్కే 7 గనికి అటవీ శాఖ అనుమతి లేదని కాబట్టి వెంటనే ఉత్పత్తిని నిలిపివేయాలని నోటీసులు ఇచ్చారని, ఆర్కె 7 గనిలో సుమారు 1400 మంది కార్మికులు పనిచేస్తున్నారని ఉత్పత్తి నిలిపివేయడం వల్ల యాజమాన్యం కార్మికులను వివిధ గనులకు, ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారనే ఆందోళన కార్మికులకు ఉందని అన్నారు. అటవీ శాఖ అధికారుల అనుమతి వచ్చేవరకు ఆర్కె 7 గనిలో ఉత్పత్తి పూర్తిగా నిలిపివేయకుండా అటవీ శాఖ అధికారులతో చర్చించి యాజమాన్యానికి ఉత్పత్తి చేసుకునేలా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు,బ్రాంచ్ ఏరియా కార్యదర్శి మారపల్లి సారయ్య, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు సత్తయ్య, రాజ్ కుమార్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యతను వివరించాలి
### ...వాంకిడి ఎస్సై సాగర్

**వాంకిడి, జూలై 15,సూర్య మేజర్ న్యూస్,**
వాంకిడి మొక్కల పెంపకం, వాటి వల్ల భవిష్యత్తులో ఏర్పాడే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించాలని ఎస్సై సాగర్ అన్నారు. సోమవారం మండలంలోని అర్జుగూడ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు. పుస్తులు పంపిణీ చేశారు. మొక్కలతో లాభాలు, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, పార్టీ యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు అనిల్, గణేష్, దాదాజీ, బొట్టుపల్లి జైరాం, దీపక్ ముండె, జమల్ పూరీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





### సుంకిడి పాఠశాలను
## సందర్శించిన డీఈవో



**తలమడుగు,జులై 15, సూర్య మేజర్ న్యూస్:**
తలమడుగు మండలం సుంకిడి ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారిని టి. ప్రణీత సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో శిథిలావస్థకు చేరుకొని పెచ్చులూడుతున్న తరగతి గదులను పరిశీలించి వాటిని తక్షణమే రిపేర్లు చేయించాలని మండల విద్యాశాఖ అధికారి యు. నారాయణను చరవాణిలో ఆదేశించారు. మన ఊరు మనబడి లో భాగంగా ప్రాథమిక పాఠశాల లో నిర్మించబడ్డ నాలుగు గదులను వర్షాకాలం పూర్తయ్యేంతవరకు నాలుగు నెలలపాటు ఉన్నత పాఠశాల తరగతుల బోధన కోసం వాడుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు తాను పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిది, 10వ తరగతి విద్యార్థులతో తరగతి గదిలోకి వెళ్లి కష్టపడి చదవాలని సూచించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులతో గణితం లెక్కలు చేయించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గజానన్, వై. రామ్ రెడ్డి, సుకుమార్ పేట్కులే, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, నాందేవ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## మహిళ చట్టలపై హక్కుల పై షీ టీంచే అవగాహన




**తలమడుగు,జులై 15, సూర్య మేజర్ న్యూస్:**
మండలానికి చెందిన బరంపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను సందర్శించరు అక్కడి విద్యార్థులకు షీ టీం వీధుల పైన అవగాహన సదస్సు,సైబర్ క్రైమ్ పైన అవేర్నెస్ కల్పించడం జరిగింది.హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ఫోన్లో ఎక్కువగా వాడకు వాడకూడదని, ఫోన్లో ఏమైనా మెసేజ్లు గాని ఏదైనా కొత్త యాప్లు గాని డౌన్లోడ్ చేయకూడదని, మనకు తెలియని యాప్లను డౌన్లోడ్ చేసుకొని మన పర్సనల్ డేటా షేర్ చేసి ఇబ్బందులు గురికా వద్దని తెలిపారు. ఒకవేళ ఆన్లైన్ మోసాలు అంటే ఇంటర్నెట్ మోసాలు ఎగ్జాంపుల్ వాట్సాప్ కావచ్చు ఇంస్టాగ్రామ్ కావచ్చు ఫేస్ బుక్ కావచ్చు యూట్యూబ్ కావచ్చు ఇవన్నీ కూడా ఆన్లైన్ సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయి అవి డబ్బు రూపంగా రూపకంగా నష్టపోవచ్చు లేదా మన ఫోటోలు మార్ఫింగ్ చేసి ఆ విధంగా కూడా అమ్మాయిలను మోసం చేసే అవకాశాలు ఉన్నాయి.అలా కాకుండా ఏదైనా మోసాలు ఇలాంటివి జరిగినప్పుడు వెంటనే 1930కి కాల్ చేయాలని ,అమ్మాయిలను ఎవరైనా పోకిరీలు వేధించినట్లయితే వెంటపడి ఫాలో అవ్వడము ఇలాంటివి చేసినప్పుడు వెంటనే సి టీం నెంబర్ 8712659953కి కాల్ చేయాలని సూచనలు ఇవ్వనైనది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్,విద్యార్థినులు 170 మంది,షీ టీం బృందం బి సుశీల సత్యమోహన్లు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 16 జులై 2024

### అసెంబ్లీ సమావేశాలలో 500 కోట్ల బడ్జెట్ కేటాయించి,

## గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

### - తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య

**జన్నారం, జులై 15,సూర్య మేజర్ న్యూస్:**

అసెంబ్లీ సమావేశాలో 500 కోట్ల బడ్జెట్ కేటాయించి, గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని అదే విధంగా గత ఏప్రిల్ 16 న హైదరాబాద్ లో దక్కన్ హోటల్లో జరిగిన గల్ఫ్ సంఘాల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని అమలు చేసి గల్ఫ్ కార్మికుల ను ఆదుకోవాలని కోరారు. తెలంగాణ నుండి 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాలకు ఉపాధి కోసం వలస వెళ్లారని, గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ తదితర దేశాలలోని వలస కార్మికుల సంక్షేమం కోసం ఎన్ఆర్ఐ పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డు ఏర్పాటు చెయ్యాలని గల్ఫ్ లో చనిపోయిన వలస కార్మికులకి న్యాయం చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి స్పష్టమైన చట్ట బద్ధత చెయ్యాలని అన్నారు. రేషన్ కార్డు, ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని కోరారు. అన్ని సంక్షేమ పథకాలను గల్ఫ్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. నకిలీ ఏజెన్సీల ద్వారా మోసపోయి తిరిగి వచ్చిన వారికి సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలన్నారు.



## బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం కు సన్మానం



**లక్ష్మణ చాంద, జులై 16,సూర్య మేజర్ న్యూస్,**

లక్ష్మణచాంద మండల కేంద్రంలోని పీహెచ్సీలో గత13 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో సేవలందించిన సుగుణ పదోన్నతి పై కుబీర్ మండల కేంద్రంలోని పీహెచ్సీలో సూపర్ వైజర్ గా పదోన్నతి పై వెళ్లడంతో సోమవారం సుగుణ సూర్య కుమార్ దంపతులను ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తికి నిజాయితీగా సేవలందించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యాస్మిన్, ఆశా కార్యకర్తలు ఆడెపు శారద, దొంతుల లక్ష్మి, విజయ, రత్నమాల, భూదేవి, బి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాని మండలంలో పీరీల ఊరేగింపు

**తిర్యాని,జులై 15,సూర్య మేజర్ న్యూస్ :**

తిర్యాని మండలంలో మొహర్రం పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం చిర్రకుంట , తిర్యానీ పీరీలను ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పీరీలకు కుడుకల పేర్లు, దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పీరిల నిర్వాహకులు మాట్లాడుతూ. మంగళవారం రోజున పెద్ద సరిగత్తి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



## వర్షా కాలంలో దోమలతో జాగ్రత్త !

మొదటి పేజీ తరువాయి...

### ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

వర్షాకాలంలో నీటిని కాచి వడకట్టి తాగాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. త్వరగా జీర్ణమయ్యే తేలికైన ఆహారం తీసుకోవాలి. నిల్వ చేసిన ఆహారాన్ని తీసుకోకూడదు. తాజా కూరగాయలు తీసుకోవడం చాలా మంచిది. కూరగాయలను బాగా కడగాలి. వర్షాకాలంలో బయటి ఆహారం తీసుకోకపోవడం మంచిది.

### వర్షాకాలంలో ప్రబలే వ్యాధులు...

డెంగ్యూ అనేది వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే అత్యంత సాధారణ మైన వ్యాధి. తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్, ఇది తేలికపాటి జ్వరంతో ప్రారంభమై తీవ్రంగా మారుతుంది. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, దద్దుర్లు, కీళ్ళ నొప్పులు వస్తాయి. ఒక్కోసారి ప్రాణాపాయం కూడా జరగవచ్చు. ఇంటితోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి చుట్టు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి.

- చికున్‌గున్యా దోమల ద్వారా వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధి. జ్వరం, తలనొప్పి, కీళ్ళ నొప్పులు, దద్దుర్లు ఈ వ్యాది లక్షణాలు.
- మలేరియా అనేది సాధారణ దోమల ద్వారా వచ్చే సీజనల్ వ్యాధి. చలి, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో ప్రారంభమవుతుంది.
- వర్షాకాలంలో కొత్తనీరు రావడం వల్ల వాటిని కాచి చల్లార్చి తీసుకోకుండా నేరుగా తీసుకుంటే అతిసార బారిన పడతారు. పచ్చకామెర్ల వ్యాధి కూడా వచ్చే అవకాశం ఉంటుంది.

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలి :

### - డాక్టర్ కిరణ్ కుమార్, ఖానాపూర్



వర్షాకాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఈ కాలంలో ఈగలు, దోమలు ఎక్కువగా పెరుగుతాయి. కొత్త నీరు వల్ల అతిసారం, కలరా, పచ్చకామెర్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. దోమలతో డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. డెంగ్యూ వచ్చినప్పుడు అనవసరంగా ఆందోళన చెందవద్దు. సకాలంలో వైద్యులను సంప్రదిస్తే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు. డెంగ్యూ, చికెన్‌గున్యా వచ్చినవారు సాధ్యమైనంత వరకు విశ్రాంతి తీసుకోవాలి. తాజా పండ్ల రసాలు తీసుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి.

### కలమడుగులో

## మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**జన్నారం, జులై 15,సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు గ్రామంలో సోమవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైసమ్మ తల్లి విగ్రహాన్ని పూజారులు ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు బక్కతల్ల సత్తయ్య మాట్లాడుతూ మైసమ్మ తల్లి ఆశీస్సులతో కలమడుగు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు లచ్చన్న, రమేష్, సతీష్, గ్రామ పెద్దలు బొంతల మల్లేష్, గట్టు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దుర్గాదేవి ఆలయ

## ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

జన్నారం మండలం తిమ్మాపూర్ లో దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఆలయ కమిటీ చైర్మన్, తాజా మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. తెలతెలవారకముందే దుర్గాదేవి భక్తులు గ్రామ ప్రజలు పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలతో హోమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### యూనివర్సిటీ ఫలితాల్లో

## మెరిసిన మండల విద్యార్థిని హంషిక

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన కుక్కరికారి హంషికా యూనివర్సిటీ ఫలితాల్లో ఏడవ ర్యాంక్ సాధించడం జరిగింది. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో స్టాటిస్టిక్స్ మరియు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ చెన్నైల గణితంలో ఏడవ ర్యాంక్ సాధించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు అయిన కుక్కరికారి పుష్పలత, రాజేశ్వర్ లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థిని కుటుంబీకులు, మండల ప్రజలు, తదితరులు అభినందించారు. అయితే హంషిక నిర్మల్ లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ అమ్మాయిల కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేసింది.

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## కలిసిన అంగన్వాడీ టీచర్లు

**నేరడిగొండ, జులై 15, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు



సమస్యలను బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వారి సమస్యలను వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వయసు అయిపోయిన అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు పెన్షన్ పెంచుతూ వి ఆర్ ఎస్ సౌకర్యం కల్పించాలని జీవోనంబర్ 10 రద్దు చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీలో అంగన్వాడి టీచర్ ఆయాల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినిపించాలని, అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యేను తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగుబాయి బాదు భాయ్ బి ఆర్ ఎస్ తదితరులు ఉన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట'

### - ర్యాలీ నిర్వహించిన ఐసిడిఎస్ సిబ్బంది

**వాంకిడి, జులై 15,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు సోమవారం 'అమ్మ మాట అంగన్వాడి బాట' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో రెబ్కా మాట్లాడుతూ అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమి విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 15 నుంచి 20 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండున్నర వయస్సున్న పిల్లలను గుర్తించి అంగన్వాడీల్లో చేర్పించడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### ఇంటింటా ఇన్నోవేటర్ ద్వారా

## నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి,జులై15, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్–2024 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలనుండి ప్రజా ఉపయోగకరమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, సైన్స్ అధికారి మధుబాబు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో కలిసి 6వ ఎడిషన్ – ఇంటింటా ఇన్నోవేటర్–2024 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడం జరుగుతుందని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులు రూపొందించిన అన్ని వర్గాల ఆవిష్కర్తల నుండి ఆవిష్కరణలను స్వీకరించడం జరుగుతుందని, గొప్ప ఆవిష్కరణలను ఎంపిక చేసి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంబంధిత ఆవిష్కర్తలకు అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు ఒకరు చొప్పున యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమించి ఇన్నోవేషన్ మిత్రలుగా, 3 నెలల కాలానికి సమన్వయకర్తలుగా పనిచేసి జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు, గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమై మారుమూల గ్రామాలకు కూడా ఆవిష్కరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నూతన ఆవిష్కరణలను తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 పంపించవచ్చని, దరఖాస్తులో ఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవిష్కరణ పేరు, 100 పదాలతో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ సంబంధిత హై రిజల్యూషన్ కలిగిన 4 ఫోటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే 2 వీడియోలు ఆగస్టు 3 తేదీలోగా పంపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పటిక స్వాధీనం

**కాగజ్ నగర్, జూలై 15, సూర్య మేజర్ న్యూస్:**
కాగజ్ నగర్ ఎక్సైజ్ అధికారులు దహెగాం మండలంలోని మర్రిపల్లి, దహెగాం గ్రామాలలో దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటుసారాతో పాటు నాటుసారాయి తయారీదారులకు బెల్లము, పటిక రవాణా చేస్తున్న మహీంద్ర బొలెరో వాహనమును టిఎస్ 20టి0004, 630 కె.జి.ల పటికను సోమవారం తనిఖీలు నిర్వహించి స్వాదీన పరుచుకొని గురిజాల నరేష్, మర్రిపల్లి చందులపై కేసు నమోదు చేసినట్టు కాగజ్ నగర్ ఎక్సైజ్ సీ ఐ రవి తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐ సురేష్ సిబ్బంది శ్రీనివాస్, సతీష్,మల్లేష్ కుమార్, మండల్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా అభివృద్ధికి

## అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 జూలై సూర్య మేజర్ న్యూస్**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అన్ని రంగాలలో ముందుండేలా జిల్లా అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో ముందు ఉంచేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వడ్డీ విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం



ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, త్రాగునీరు, ఆహారం తీసుకునే విషయాలలో పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. భావితరాలకు సహజవాయువును అందించడంతో పాటు వాతావరణ సమస్యను కాపాడేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలోని అన్ని శాఖలకు 53 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈనెల 31వ తేదీ వరకు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా క్యాంటీన్లు, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు, మీ–సేవ కేంద్రాల నిర్వహణ చేపట్టే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, అదనపు తరగతి గదుల నిర్మాణం, మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాజెక్టులు, భూ సేకరణ, కాలువల నిర్మాణాలు, ఇతర పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంచాయితీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వంతెనల పనులను సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైన చోట అటవీశాఖ అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపించాలని, జిల్లాలో పర్యాటకరంగా అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగా అభివృద్ధిలో భాగంగా ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టి అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, మంచినీటి వనరులను క్లోరినేషన్ చేస్తూ, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. రోడ్లు, నివాస ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా తొలగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల పరిధిలో కొనసాగుతున్న పనులకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన జేఏసీ నాయకులు

### - బొగ్గు గనులను వేలంపాట రద్దు చేయాలని డిమాండ్ చేసిన టి మని రామ్ సింగ్ .



**బెల్లంపల్లి టౌన్, జూలై 15 సూర్య మేజర్ న్యూస్**
శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి జిఎంకు వినతి పత్రం అందించిన జేఏసీ నాయకులు. ఈ కార్యక్రమంలో నాయకుడు టి మణి రామ్ సింగ్ మాట్లాడుతూ బొగ్గు బావులను వేలంపాట నుండి రద్దు చేయాలని జిఎం కి వినతి పత్రం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో అందించామని తెలిపారు. రాబోయే కాలంలో సింగరేణి బావులను మూసివేసే కుట్రలు జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజా కేంద్రంలో ప్రజలతో ఏకమై టిఎన్టియుసి అన్ని జేఏసీ పార్టీలను కలుపుకొని ధర్నా రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించింది. కార్మికులకు అన్యాయం జరుగుతుంటే చూసుకుంటూ కూర్చునే సమస్య లేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్, టి ఎన్ టి యు సి ఉద్యోగ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్మెంట్పై పై అవగాహన

**నిర్మల్ జూలై 15, సూర్య మేజర్ న్యూస్**
ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూమెంట్ పై ఎయిర్ ఫోర్స్ అధికారులు అనిల్ గోస్వామి,ఎస్టీ జాట్ సోమవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ మమరియ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



అధికారులు మాట్లాడుతూ ఇండియన్ ఎయిర్ ఫోక్స్ రిక్రూట్ మెంట్ కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జులై 5 నుంచి 28 జులై వరకు చేసుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి అక్టోబర్ 18న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆన్లైన్లో ధరకాస్తు యువతి, యువకులు 3 జులై 2024 నుంచి 1 జనవరి 2008 మధ్యలో జన్మించిన వారు ఉండాలని సూచించారు పదోతరగతి, ఇంటర్ అర్హత. రాత పరీక్షలో ఉత్తీర్ణుడై ఉంచాలనీ, ఉత్తీర్ణత సాదించిన వారికి ఫిజికల్, మెడికల్ స్ట్ అంటుండ తెలిపారు, ఆసక్తి గల యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్బా యువజన మరియు క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో ఇండియన్ ఎబుర్ పార్ట్స్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు ఉన్నారు.

## నిర్మల్ మున్సిపాలిటీలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

**నిర్మల్ జూలై 15, సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా రానున్న నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నిర్మల్ మున్సిపాలిటీలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో టోల్ ఫ్రీ నెంబర్ 7036661070ను సంప్రదించాలని కోరారు.

